నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# రంగారెడ్డి

బుధవారం 1 నవంబర్ 2023
WEDNESDAY, NOVEMBER 1, 2023
RANGAREDDY
పేజీలు : 12
PAGES




మంత్రి సబితారెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరిన గిరిజన మహిళా మోర్చా నాయకురాలు అనిత, రమావత్ హాథిరామ్‌నాయక్, బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు నాయకులు, కార్యకర్తలు

## అభివృద్ధికి పట్టం కట్టండి

**కారుగుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించండి.. మీర్‌పేట్ నుంచి వందలాది మంది బీఆర్‌ఎస్‌లో చేరిక**

మహేశ్వరం, అక్టోబర్ 31 : బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమని మంత్రి సబితారెడ్డి అన్నారు. మంగళవారం మీర్‌పేట్ కార్పొరేషన్‌కు చెందిన గిరిజన మోర్చా మహిళా నాయకురాలు, బీజేపీ, కాంగ్రెస్ పార్టీల నుంచి వందలాది మంది మంత్రి సబితారెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై రోజురోజుకూ బీఆర్‌ఎస్‌లోకి చేరికలు పెరుగుతున్నాయన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి మరోసారి ఆశీర్వదించాలని కోరారు. బీఆర్‌ఎస్‌తోనే అన్ని వర్గాలకు సముచిత స్థానం లభిస్తుందన్నారు. కష్టపడేవారిని పార్టీ తప్పక గుర్తిస్తుందన్నారు. పార్టీలో చేరిన వారిలో మహిళా అధ్యక్షురాలు అనిత, గిరిజన మోర్చా అధ్యక్షురాలు రమావత్ హాతీరామ్‌నాయక్ తదితరులు ఉన్నారు.



# స్వరాష్ట్రంలో..
# కొలువుల జాతర

**పైరవీలు..లంచాలకు చెక్!.. ప్రిపరేషన్‌కూ ప్రభుత్వం చేయూత**

**ప్రతిభతో రంగారెడ్డి జిల్లాలో వేలాది మందికి దక్కిన ప్రభుత్వ ఉద్యోగాలు**

**గత ప్రభుత్వాల హయాంలో ఊసేలేని ఉద్యోగాల భర్తీ.. యువత కష్టానికి దక్కిన ప్రతిఫలం**

**సంతోషం వ్యక్తం చేస్తున్న ఉద్యోగుల తల్లిదండ్రులు**

సెంటర్ స్ప్రెడ్‌లో..

స్వరాష్ట్రంలో వరుస నోటిఫికేషన్లతో నిరుద్యోగుల్లో ఆశలు చిగురించాయి. టీఎస్‌పీఎస్సీ ద్వారా కొలువుల జాతర మొదలైంది. పైరవీలు..లంచాలకు చెక్ పెట్టి.. ప్రభుత్వం పారదర్శకంగా కొలువులను భర్తీ చేస్తున్నది. పట్టణ, గ్రామీణ ప్రాంత యువత ప్రిపరేషన్‌కూ స్టడీ సెంటర్లను ఏర్పాటు చేసి శిక్షణను సైతం ఇచ్చింది. లైబ్రరీలను ఆధునీకరించి పోటీపరీక్షలకు అవసరమైన అన్ని రకాల పుస్తకాలను అందుబాటులో ఉంచింది. జిల్లాలో ప్రభుత్వంపై పూర్తి భరోసాతో చదివి వేలాది మంది నిరుద్యోగులు ఉద్యోగాలను సాధించారు. గత ప్రభుత్వాల హయాంలో ఉద్యోగాల భర్తీ ఊసే లేకపోవడంతో యువత ఆశలు వదులుకున్నది. అశాస్త్రియమైన జోనల్ వ్యవస్థతో స్థానికులకు తీవ్ర నష్టం జరిగేది. సీఎం కేసీఆర్ జోనల్ వ్యవస్థలో మార్పులు, చేర్పులు చేయడంతో 95 శాతం స్థానికులకు ఉద్యోగాలు దక్కే అవకాశం ఏర్పడింది. స్వరాష్ట్రంలో తమ పిల్లల కష్టానికి తగిన ఫలితం దక్కిందని ఉద్యోగులు తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

– రంగారెడ్డి, అక్టోబర్ 31(నమస్తే తెలంగాణ)

# జనంతో మమేకమై..

**గెలుపే లక్ష్యంగా ప్రచారంలో దూసుకెళ్తున్న బీఆర్‌ఎస్ అభ్యర్థులు**

బీఆర్‌ఎస్ ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యే అభ్యర్థులు ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. గెలుపే లక్ష్యంగా ప్రతి పల్లె, ప్రతి వీధికి వెళ్లి జనంతో మమేకమవుతూ ఆప్యాయంగా పలుకస్తూ ప్రజల ఆశీర్వాదం తీసుకుంటున్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలే ప్రచారాస్త్రాలుగా జనం వద్దకు వెళ్లి కారుగుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థిస్తున్నారు. కాంగ్రెస్, బీజేపీలను నమ్మి మోసపోవద్దని, బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమని, మరోసారి గెలిపించాలని కోరుతున్నారు. ప్రచారంలో భాగంగా మంగళవారం ఏ గ్రామానికి వెళ్లినా ప్రజలు బ్రహ్మరథం పట్టారు. తొమ్మిదేండ్లలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించడంతో పాటు బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టో అమలు తీరును తెలుపడంతో సబ్బండ వర్ణాలు సంపూర్ణ మద్దతు తెలిపాయి. ఎమ్మెల్యేలు సమావేశాలు, ఆశీర్వాదసభల్లో పాల్గొంటుండడంతో బీఆర్‌ఎస్ శ్రేణుల్లో నూతనోత్తేజం నెలకొంటున్నది.

లోపలి పేజీల్లో..

– న్యూస్ నెట్‌వర్క్, నమస్తే తెలంగాణ



## బీఆర్‌ఎస్‌లో చేరికల జోరు

కొడంగల్, అక్టోబర్ 31 : కొడంగల్ నియోజకవర్గంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరికలు ఊపందుకుంటున్నాయి. కాంగ్రెస్, బీజేపీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు గులాబీ గూటికి చేరుతున్నారు. చేరికలతో గులాబీ పార్టీ బలం పుంజుకుంటున్నది. మంగళవారం గనులు, భూగర్భ వనరుల శాఖల మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి సమక్షంలో మండలంలోని చిట్లపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్తలు పార్టీలో చేరారు.

**మల్‌రెడ్డి రంగారెడ్డికి టికెట్ కేటాయించినా..**

**కాంగ్రెస్ అసమ్మతి నాయకుడు మల్రెడ్డి నిరంజన్‌రెడ్డి**

## బీఫామ్ నాకే వస్తుంది

సెంటర్ స్ప్రెడ్‌లో..